BHARATH SAMACHAR DIGITAL

3, సెప్టెంబర్ 2025, బుధవారం భారత్ సమాచార్

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జోగిపేటలో నిరసన, రాస్తారోకో



భారత్ సమాచార్, సంగారెడ్డి: కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావులపై తప్పుడు కేసులు పెట్టి CBI పేరుతో వేధించడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు ధ్వజమెత్తారు. బుధవారం జోగిపేటలో బీఆర్ఎస్ నాయకులు నిరసన, రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఆరుగ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలు ఒకటి రెండు మాత్రమే అమలు చేశారని, మీగతా నాలుగు వాగ్దానాలు అమలు చేయలేదని, ప్రజలను గాలికొదిలేశారని మండిపడ్డారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar